దొంగలను పట్టుకోడానికి ఆ ఇంటాయన వేసిన పథకం?

శ్రీమతి గిరిరమణరావు కథ

# బివేర్ ఆఫ్ డాగ్స్

కామాక్షమ్మ ఉదయం నుండీ కాపలాకుక్కలా తిరగసాగింది ఇంటిచుట్టూ! ఆమెకేం చేయటాన్కీ పాలుపోవడంలేదు. ఒంటరిగా వుందామె! పిల్లలు ట్యూషన్లకి వెళ్ళిపోయారు. భర్తని పట్టుపట్టి పక్కింటి మీనాక్షమ్మ భర్తతో సహా చెన్నపురికి పంపించింది జాతికుక్క కొనుగోలు కోసం!

అసలు ఆమె కుక్కని పెంచటానికే విరుద్ధం! ఎక్కడపడితే అక్కడ వెంట్రుకలు రాల్చేస్తుందనీ... వండిపెట్టాలనీ. పైగా వారానికి ఓరోజైనా మాంసాహారం ఆరగింపు చేస్తుండాలనీ... ఉన్న పనికి మరింత పని ఎక్కువౌతుందనీ... అయినా తప్పేట్లు లేదు — దొంగల భయం. డెకాయిట్లు...

నిర్జన ప్రదేశంలో ఉన్న ఇళ్ళు అవి. అందులో తాళాలువేసి వున్న కొంపలు ముందుగానే గుర్తుపెట్టుకుని చూస్కుని మంచి ముహార్తం పెట్టుకుని వచ్చి మరీ దోచేస్తున్నారనీ... ఈ వార్త విన్నాక ఇష్టం లేకున్నా కుక్కని పెంచే ప్రయత్నం చేయకా తప్పలేదామెకు! 'కుక్కలున్నాయి జాగ్రత్త!' అని ఇంటిముందు బోర్డు పెట్టకా మానేట్లు లేదు.

ఇంట్లో చేయవలసిన పనేమీ కన్పించలేదామెకు! కబుర్ల కోసం తాళం పెట్టుకుని పక్కింటికి వెళ్ళాలనుకుంది కాసేపు! తలుపులన్నీ వేస్కుని తాళం వేయబోయింది.

ఇంతట్లో గోల — గగ్గోలగా విన్పించింది.

దొంగల భయమేమో అనుకుని వెంటనే లోపలికి వెళ్ళి తలుపు గడియ వేసుకుంది. కిటికీలు కూడా మూసుకు కూర్చుంది.



ఆమె గుండె దడదడలాడింది.

వళ్ళంతా చెమటతో తడిసిపోయింది.

శరీరంలో కంపరం మొదలుపెట్టింది.

నెమ్మదిగా, అతి నెమ్మదిగా దొంగలా ఒక కిటికీ తలుపు కాస్త తెరిచి చూసింది దొంగభయం ఎంతవరకు వుందో తెల్సుకునే ఉద్దేశంతో!

"అయ్యో! నాయనోయ్! కోయవాడు

జాతకం చెప్తానంటే.... ఏం చెప్తాడో అని పిలిచాను దేముడోయ్! మా ఆయనకి ప్రమోషన్ ఎప్పుడొస్తుందో — పిల్లవాడికి సీటు వస్తుందో రాదో చెప్తాడని ఆశపడ్డాను. నామీదే మందుజల్లి నిద్రపుచ్చి ఇంట్లో జొరబడి కొంపంతా కొల్లగొట్టాక తెలివొచ్చింది. ఒక్కడు జాతకం చెప్తుంటే పదిమంది జొరబడ్డారని తర్వాత తెల్సిపోయింది. అయినా ఈ తిరుపతిలో... ఈ వైకుంఠపురంలో... ఏడుకొండల వాడి సమక్షంలో ఇదేం చోద్యంరా భగవంతుడా?'' నెత్తీనోరూ బాదుకుని ఆమె చేస్తున్న గోల కిటికీగుండా స్పష్టంగా విన్పించింది కామాక్షమ్మకి! 2

'అంతేకాదు మీనాక్షమ్మా! మొన్న ఈ వీధి చివరి ఇంట్లోకి ముష్టివాడిలా వచ్చాడట! దొంగవెధవ! చాలాసేపు కళ్ళు లేనివాడిలా అరిచాడు! తాళం తీసుందని తెల్సుకున్నాక..

చుట్టుపక్కల ఎవ్వరూ లేరని రూఢి అయ్యాక — వాళ్ళ మురాకి సొజ్జచేసి ఇల్లంతా దోపిడీ చేశారట!''

పక్కింటి మీనాక్షమ్మ ఇంటిముందు నిలబడి ఎవరో చెప్తున్నారు.

ఈ మాటలన్నీ వింటోంది కిటికీగుండా కామాక్షమ్మ!

ఆమె భర్త మంచికుక్కను కొని మద్రాసునుండి వచ్చేవరకు ఈ చింత తప్పదనుకుంది. ఈ దోపిడీదారులకు మంచి వేటకుక్క అయితేనే ఆట కట్టు అనుకొంది.

అప్పటికి కుక్కలకోసం చాలాచోట్ల ఎంక్వయిరీ చేశారు. కావలసిన జాతికుక్క మాత్రం దొరకలేదు. బెంగుళూరు, హైదరాబాద్ కామాక్షమ్మ, మీనాక్షమ్మ భర్తలు వెళ్ళి ఉత్తచేతులతో తిరిగివచ్చారు. బేరం కుదరలేదు. చివరికి ఆ లోకాలిటీలోనే ఒక ఆసామి కనబడి మద్రాసులో కుక్కల వ్యాపారస్తుడొకడు తన ఎరికలో మన్నాడని, చౌకలో ఇస్తాడని నమ్మించి తీసుకెళ్ళాడు ఆ ఉదయమే ఆ ఇద్దర్నీ!

* * *

పొద్దువారిపోయింది.

దీపాలు పెట్టే వేళయ్యింది.

పిల్లలు స్కూలునుండి వచ్చేశారు.

భర్తలింకా గూటికి చేరలేదు.

బిక్కుబిక్కుమంటూ తలుపులన్నీ వేసుకుని కూర్చుంది. అప్పటికి జరిగిన దొంగతనాలన్నీ ఒక్కటొక్కటే నెమరు వేసుకుంటూ!

ఎట్టకేలకు గృహోన్ముఖులైనారు గృహస్థులిద్దరూ!

మీనాక్షమ్మ మొగుడు మంచి జాగిలాన్ని వెంట పెట్టుకొచ్చాడు. కామాక్షమ్మ భర్తకి కావలసిన జాతికుక్క దొరకని కారణంగా వెళ్ళినవాడు వెళ్ళినట్లు వచ్చాడు.

కామాక్షమ్మ భర్తని తూలనాడింది.

నోటికొచ్చిన మాటలు వల్లించింది.

కుక్క లేకపోతే తను ఇల్లు వదిలిపోతానని బెదిరించింది.

కాలభైరవుని తోడు లేకుండా ఆ ఇంట్లో కాలక్షేపం చేయలేనంటూ మొత్తుకుంది.

కుక్కంటే లేని యిష్టాన్ని ఎందుకు పెంచుకుంటుందో అర్థం చేసుకోమంటూ

అర్థించింది.

వంటరిగా నిద్రకుపక్రమించిందా రాత్రి!

ఆ రాత్రి...

మీనాక్షమ్మ ఇంట్లో కుక్క మొరుగుతోంది —

ఎడతెరిపి లేకుండా అరుస్తోందా కొత్త కుక్క!

కామాక్షమ్మ కాసేపు అసూయపడింది.

తనకు కానిది వారికి వచ్చిందని...

మరికాసేపు ఆనందపడింది.

అందువలన ఆవైపు ఇక దొంగభయం వుండదని...

తమ కష్టాలు గట్టెక్కినట్లే యనుకుని స్థిమితపడింది.

విచారంగావున్న మనస్సులో ప్రశాంతత చేకూరగా ఆదమరచి నిదుర పోయిందా రాత్రి!

* * *

భళ్లున తెల్లారింది.

గోల... గగ్గోలు...

దొంగలు. దోపిడీదార్లు. ముఠాలు...

"ఇల్లు కొల్లగొట్టార్రోయ్. ఇల్లు గుల్ల చేసేర్రోయ్! దొంగకుక్క — మూకుమ్మడిగా కలిసి చేసిన దోపిడీర్రోయి! కుక్క దొంగల పక్షం చేరితే ఇంకేంగాను! దండుగ మారి కుక్క! దగుల్బాజీ కుక్క!" — దిక్కుతోచనట్లు గోల పెడ్తున్నారు మీనాక్షి దంపతులు.

కామాక్షమ్మ గుండెల్లో రైళ్ళు పరుగెత్తసాగాయి.

అనవసరంగా భర్తని తూలనాడింది కుక్కని కొనలేదంటూ.

నిరుపయోగమైన కాపలాకుక్క కొనకపోవడమే మేలైందని ఇప్పుడు భర్తతో రాజీకి వచ్చేసింది.

అయినా ఆమెకి మనస్సులో ఏదో వ్యాకులత!

పైకి చెప్పుకోలేని బాధ!

గొంతులో పచ్చి వెలక్కాయ వున్నట్లు నొప్పి —

దొంగల వంతు తమ ఇంటికేనేమో అనే ఊహ!

కుక్క లేదనే చింత!!

పైగా కాపలాదారుడెప్పుడూ కనుచూపు మేరలో వుండడు! పక్కింటి కుక్క అరుపు

## చేపలుపట్టే ఎలుకలు




చేపలుపట్టే ఎలుకలున్నాయంటే ఆశ్చర్యంగా లేదూ! ఇవి మ్యాగినిలో కన్పిస్తాయి. ఈ ఎలుకలు చేపలుపట్టేందుకు తమ తోకనే గాలంగా ఉపయోగిస్తాయి. ఎలుక తన తోకను మెల్లగా నదిలోకి దించుతుంది. చేప తోకను కొరకగానే వెంటనే తోకను ఒడ్డుపైకి విదిలిస్తుంది. ఆ తరువాత జరిగే కార్యక్రమం మనకు తెలిసిందే.

—పమ్మోట గోవర్ధన్

లోపించిందిప్పుడు! దొంగలు భయపడే ఆ స్కారం లేదు. పిల్లలు చిన్నవారు. ఇక భర్త నిద్రపోతే చిన్నచప్పుడికి మేల్కొన స్థిర ద్ధ్యాపి కాదు. మరెలా... ఇంకెలా గడుస్తుందీ రాత్రి అనుకుంది కామాక్షమ్మ!

అనుకున్నట్లుగానే ఆ రాత్రి అందరూ ఆదమరచి నిదురపోయారు.

కామాక్షమ్మకి మాత్రం కంటిమీద కు నుకులేదు.

రాత్రి పన్నెండు గంటలు.

ఏదో చిన్నచప్పుడు వినబడసాగిందామె చెవులకు!

కరెంటు పోయినట్లుంది. బెడ్‌లైట్ ఆరి పోయింది. చిమ్మచీకటి. అర్ధరాత్రి పైగా!

ఏదో అడుగుల చప్పుడు దూరంనుండి విన్పిస్తున్నట్లనిపించింది కామాక్షమ్మ చెవులకి!

ఆ సవ్వడి దగ్గర కాసాగింది మెల్లిగా!

అప్పుడపుడు చిన్న కాంతిరేక మిణుకుమి ణుకు మంటోంది మెల్లిగా!

దగ్గర్లోనే ఏదో గుసగుసలు కూడా విన్పించసాగాయి.

కామాక్షమ్మకి ప్రాణాలు పైనే పోయా యి.

ఇంతలో టార్చిలైటు వెలుగులో మిలమి లా మెరిసే కత్తి కన్పించింది కామాక్షమ్మ కళ్ళకి!

"అరిచేవంటే చంపేస్తాను" అన్నారెవ రో.

ఆమెకి నోటమాట రాలేదు.

"బీర్వా తాళాలియ్యి! డబ్బెక్కడుందో చెప్పు" అంటూ గదమాయించాడు.

వారు చారల బనియన్లు, గీరల లాగులు వేసుకున్నారు. నోటికి నల్లగుడ్డలు కట్టుకున్న ందువలన మాట సరిగ్గా రావడంలేదు.

కామాక్షమ్మ భర్తని లేపకుండానే తలగడ క్రిందనున్న బీర్వా తాళాలు ఇచ్చి, తమనేమీ చేయొద్దంటూ చేయెత్తి దణ్ణం పెట్టి... అలాగే అచేతనంగా కూలబడిపోయింది.

వారు తాళాలు తీసుకుని వికటాట్టహాసం చేసుకుంటూ వెళ్ళేవేళకు ఆమె భర్త కళ్ళు తెరిచి దేనికోసమో వెదుక్కున్నాడు.

ఇంతట్లో ఎన్నో కుక్కల అరుపులు ప్రతిధ్వనిస్తూ భయంకరంగా విన్పించడం మొదలుపెట్టాయి. ప్రతి గదిలోనూ రీసౌం డింగ్‌తో వందల, వేల కుక్కలు అరుస్తున్న ట్టుగా విన్పించసాగింది. ఆ శబ్దం భయంగొ ల్పేలా వుంది.

మరి కాసేపటికే ఘూర్కా! "ఏంది సాబ్ గలాట! తలుపులు తెర్వండి?' అంటు న్న కేకలు విన్పించాయి.

తడబడిపోయిన దొంగలు పారిపోయే ప్రయత్నంలో పట్టుబడ్డారు. వారు ఇంతకు ముందింట్లో దొంగిలించిన నగలు, డబ్బు బీర్వావద్దే పడిపోయాయి. బీర్వా తాళం తీసే ప్రయత్నం విఫలంకాగా!

మరి కాసేపటికే పోలీసువ్యాన్ వచ్చి మూకుమ్మడిగావున్న ముఠాని పట్టుకుని పోలీ సుస్టేషన్‌కి తరలించుకు వెళ్ళడం కూడా ఊహకందని విధంగా జరిగిపోయింది.

* * *

"చూశావా? ఉపాయం లేనివాళ్ళని ఊర్లోంచి తరిమెయ్యమన్నారు. కుక్క కొన్న

లాభమేముంది? కుక్కని మచ్చిక చేసుకుని వారి పని కానిచ్చేస్తున్నారు దొంగ వెధవలు. నేను ఎన్ని కుక్కలను దగ్గర పెట్టుకున్నానో చూశావుగా! దొంగలకు కూడా లొంగని విధంగా వున్నాయి కదూ నా కుక్కలు!'' అన్నాడు నవ్వుతూ కామాక్షి భర్త!

''పక్క దగ్గరే టేపురికార్డరు పెట్టుకున్నాను. కుక్కల అరుపులున్న కేసెట్ అమర్చుకున్నాను. స్పీకర్లకి కనెక్ట్ చేశాను. జనరేటర్ ఆన్ చేశాను. వారు కరెంటు తీసెయ్యగానే! ఘూర్కాకి మరింత వదేశా ను దొంగలని పట్టుకోమని! అలర్ట్‌గావుండి పోలీసులకి కబురంపమని... ఎలా వుంది నా అయిడియా!'' అంటూ బుగ్గన చిటికేశాడు భార్యని!

భర్త తెలివితేటలని మొదటిసారిగా మెచ్చుకుంది కామాక్షమ్మ.

*

